నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
24 జూన్ 2024
తెలంగాణ ప్రాంతీయం

# సంజయ్‌ను సాదరంగా ఆహ్వానించిన చిరు



**కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్ ):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. కొద్దిసేపటి క్రితం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ను చిరంజీవి సాదరంగా ఆహ్వానించి తన నివాసానికి తోడ్కోని వెళ్లారు. శాలువా కప్పి సత్కరించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. సంజయ్ మీరు ఎంతో కష్టపడి పైకొచ్చారు. మీరు మంత్రి కావడం చాలా ఆనందంగా ఉంది. మీ అగ్రెసివ్ మెంటాలిటికి తగిన పోస్ట్ లభించింది. అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగా -మిగతా 2లో

## అవినీతి ఆరోపణలే

# కానిస్టేబుల్‌ల బదిలీకి కారణమా




- సబ్ డివిజన్ వదలని పోలీస్ కానిస్టేబుల్స్
- ఎక్కడికి బదిలీ అయినా చివరికి మళ్ళీ ఇక్కడికే
- ఏళ్ల తరబడి ఒకే చోటికి ఎందుకు వస్తున్నారు

**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక హెడ్ కానిస్టేబుల్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ బదిలీ చేయడం తో అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తు తున్నాయి. సబ్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ అవినాష్ జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ భాష జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి లను సీపీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు రావడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరి బదిలీ వెనుక పెద్ద కారణాలే ఉన్నాయని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. గత కొన్ని రోజులుగా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్లో అవినీతి అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని దీనిపై కరీంనగర్ సీపీకి ఫిర్యాదులు వెళ్ళగా విచారణ జరిపించిన సిపి కొంతమంది పై బదిలీ వేటు వేశారు. ఇక్కడ అంతుచిక్కని విషయం ఏమిటంటే ఇదే మండలంలో ఇదే డివిజన్లో గతంలో పనిచేసిన కానిస్టేబుళ్లు ఎక్కడికి ట్రాన్స్ఫర్ అయిన కొద్ది రోజులకే మళ్లీ ఇదే డివిజన్ కు రావడం ఎలా సాధ్యమవుతుంది అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న. గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్స్ తిరిగి డివిజన్ పరిధిలో పోస్టింగులు తెచ్చుకొని ఇక్కడిక్కడే తిరుగుతూ అక్రమంగా కోట్లల్లో ఆస్తులు సంపాదించి ఇక్కడి నుండి వెళ్లడానికి మనసు ఒప్పక ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ ఉన్నత అధికారులకు ఫిర్యాదుకు చేయడం కనబడుతుంది. కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి బాధ్యతలు తీసుకున్న తర్వాత కొంతమంది బదిలీపై వెళ్లినప్పటికీ అక్రమ సంపాదన మాత్రం ఆగడం లేదు ఇంత జరిగిన నిఘా వర్గాలు నిద్ర పోతున్నాయా అన్న విధంగా వారి పనితనం కనబడుతుంది. చీమ చిటుక్కు మన్న ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చే నిఘ వర్గాలు డివిజన్ పరిధిలోని కొంతమంది అవినీతి చేస్తున్న పోలీసులపై ఉన్నత అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదో అంతుచిక్కడం లేదు. బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్ తో పాటు ఇక్కడే పాతుకుని ఉన్న మరి కొంతమందిని బదిలీ చేసే తప్ప హుజూరాబాద్ సబ్ డివిజన్ బాగు పడదని స్థానికంగా ప్రజలు -మిగతా 2లో

## భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## పాల్గొన్న ఎంఎల్ఏ డాక్టర్ మురళీ నాయక్



**కేసముద్రం, జూన్ 23, (నినాదం న్యూస్) :** కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలోని శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం ఆలయ సంప్రోక్షణ, అభిషేకములు నిర్వహించగా, సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనము, మృత్సంగ్రహణ, అంకురారోహణము, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమములు నిర్వహించారు. కాగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సాయంత్రం ఆలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ కార్య క్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు లు, ఆలయ ధర్మకర్త అంబటి మహేందర్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు ఓలం మురళి, ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్, కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఓలం రాజేశ్వర్ రావు, చిదురాల వసంతరావు తోపాటు నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్, ప్రభురాణి, బాణాల నాగరాజు, కొత్తపల్లి శేఖర్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో

# నియోజకవర్గంలో మరింత బలోపేతం



- ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం




**వనపర్తి జిల్లా ప్రతినిధి 23 (నినాదం న్యూస్) :** ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్దారం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నంది హిల్స్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అధ్యక్షతన వనపర్తి జిల్లా వివిధ రంగాల కార్మిక సంఘాల అధ్యక్షులతో, నాయకులతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మురహరి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా లో అతిపెద్ద సమస్య ఆటోనగర్ సమస్య పెద్ద ఎత్తున ఉందని అదేవిధంగా హైదరాబాద్ స్థాయి కంటే ఎక్కువ మొత్తంలో కిరాయిలు వ్యాపార సముదాయముల అడ్వాన్స్ లు ఉన్నాయని కావున మెకానిక్ కార్మికుల కోసం గతంలో ఇచ్చిన ఆటోనగర్ స్థలాన్ని మరోసారి మాకు అందజేసేలా ప్రయత్నం చేయాలని మెకానికల్ రంగ కార్మికులు కోరారు. పాలిభాగస్వామ్యం వహిద్దాం....! అదేవిధంగా అన్ని రంగాల కార్మికులం అందరం కలిసి బలోపేతమైతే సమస్యల పరిష్కారానికి తేలిక అవుతుందని ఇతర ఈ కార్మిక రంగానికి చెందిన వ్యక్తికి సమస్య ఏర్పడిన మిగతా కార్మిక సంఘాలు కూడా తమ వంతు సాయం అందించినట్లయితే ఓ బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశం ఉందని కావున మనమందరం కూడా పాలీ భాగస్వామ్యం వహించి సంఘటితమైతే స్థానిక అధికారులు సైతం స్పందిస్తారని సమస్య పరిష్కారానికి సమిష్టిగా పోరాటం చేసిన వారిగా అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నర్మద రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజ, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మేరావత్ లక్ష్మన్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, ఒగ్గు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పందిర్లపల్లి చెరువు భూ ఆక్రమణ పర్వం

## -కలెక్టర్, ఆర్డీఓ మేరకు యుద్ధప్రాతిపదికన సర్వే



**మిర్యాలగూడ, జూన్ 23:- (నినాదం న్యూస్):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పందిర్లపల్లి చెరువు భూ ఆక్రమణ పర్వం కొనసాగుతుండగా, చెరువు నుండి అక్రమంగా మట్టి తరలింపు వార్తలు దినపత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియా, యూ ట్యూబ్ చానెల్లలో పుంఖానుపుంఖాలుగా వస్తుండటంతో చెరువు శిఖం భూమిని ఆదివారం రెండు బృందాలు యుద్ధప్రాతిపదికన రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టాయి. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడంతో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టీ. రామకృష్ణ, సత్యనారాయణ, ఇద్దరు సూర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, నీటిపారుదల శాఖ ఎఈఈ విజయలక్ష్మిలతో సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహించినంత వరకు హద్దులు నిర్ణయిస్తామని, ఇదే చెరువు యాద్గార్ పల్లి గ్రామ శివారులో శిఖం భూమిని సోమవారం సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ అమృతం వర్ధంతి

## -నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జూన్ 23:-(నినాదం న్యూస్) :** మాజి మున్సిపల్ కౌన్సిలర్ కోడిరెక్క అమృతం 21వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి పూలదండలు వేసి అమృతం చేసిన సేవలు కొనియాడారు. వారి కుటుంబసభ్యుల ఐకమత్యం, నిష్టత ను అభినందించి ప్రతి ఒక్క కుటుంబం ఈ విధంగా ఉండాలని ఇక్కడ వున్న రాజకీయ చైతన్యం, కూడా ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ సందర్భంగా అమృతం కుటుంబ సభ్యులు 100 నోట్ బుక్స్ ఎమ్మెల్యేకి అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరీ ఎమ్మెల్యే తల్లి తండ్రుల ఫోటోను జ్ఞాపికగా అందించారు. 38 వార్డ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. స్థానిక ఆర్సిఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వార్డ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముండ్లగిరి. కాంతయ్య, ట్రాంస్కో ఏడీఇ కోడిరెక్క రవి, కె.రాజేందర్ కుమార్, రాజారత్నం, నూతన్ సన్నీ, కోడి రెక్కకిరణ్ , తాళ్ళపల్లి నాగయ్య, మర్రి జోజీ, మట్టయ్యా వార్డ్ ఇన్చార్జి ఇంద్రకుమార్, యూత్, ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలే

## కానిస్టేబుల్‌ల బదిలీకి కారణమా

**మొదటి పేజీ తరువాయి...**చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దందా రేషన్ బియ్యం దందా తో అక్రమాలు బాగా పెరుగుతున్నాయని సమాచారం. ఉన్నతాధికారుల అండదండలతో ఇదంతా జరుగుతుందని వదంతి ఇక్కడ వినబడుతుంది. ముగ్గురు కానిస్టేబుల్ ల బదిలీ లతో నియోజకవర్గంలో ఊహించని పరిణామాలు జరుగుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ కేసును 48 గంటలలో చేదించిన పోలీసులు



**మిర్యాలగూడ,జూన్ 23:-(నినాదం న్యూస్ )**మిర్యాలగూడ పట్టణంలో కిడ్నాప్ గురైన బధిర మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో చాకచక్యంగా వ్యవహరించి 48 గంటల్లో కేసును చేదించి, నిందితున్ని అరెస్టు చేసి, బాలిక ను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన వన్ టౌన్ పోలీసులు అందరిచేత శహబాస్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నవి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతానికి చెందిన 16 సంవత్సరాల భధిర బాలికను సమీపంలో ఓ ప్లాంట్ లో పనిచేస్తున్న వలస కూలీ అయిన యువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19 వ తారీకు రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా బాలిక ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. ప్రత్యేక పోలీస్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని నిందితుడిని, బాలికను అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించి. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. తమ ఫిర్యాదు పై వెంటనే స్పందించి అమాయకురాలైన తమ బధిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చిన ఒకటో పట్టణ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ సుధాకర్,ఎస్సై లు శ్రీను నాయక్, రవి కుమార్, సిబ్బంది ని ఉన్నతాధికారులు ప్రశంసించారు. పట్టణ ప్రజలుహర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర గ్రంథాలయంలో మధ్యాహ్నం భోజనం పెట్టించాలి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ కి నిజామాబాద్ నగరంలో కేంద్ర గ్రంథాలయం సమస్యలు పరిష్కరం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ నిరుద్యోగులు దూర ప్రాంతాల నుండి వచ్చి రూమ్స్ తీసుకొని ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల లైబ్రరీలో చదువుకుంటున్నారని గతంలో మాజి ఎంపీ కవిత నిరుద్యోగులకు భోజనం పెట్టారని గుర్తు చేశారు. ఆ తర్వాత అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా రెండు నెలలు పెట్టించారన్నారు. ప్రస్తుతం లైబ్రరీలో 500 మంది చదువుకోవడానికి వస్తున్నారని, 300 మంది భోజనాలు పెట్టించాలని నిరుద్యోగులకు సమయం వృధా కాకుండా కేంద్ర గ్రంథాలయంలోనే మధ్యాహ్న భోజనం పెట్టించాలని నిరుద్యోగులు తరపున కోరారు. ఈ కార్యక్రమం లో లావణ్య,శ్వేత,శ్రావ్య,తిరుపతి,సతీష్, అశోక్,అభి తదితరులు పాల్గొన్నారు.

1981-82 బ్యాచ్

# 7వ అపూర్వ కలయిక



**చేవెళ్ల జూన్ 23 ( నినాదంన్యూస్):-** చేవెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 చదివిన నాటి విద్యార్థులు ఆదివారం ఓ ఫామ్ హౌస్ లో 7వ ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమంలో 45 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు ఆటపాటలతో హెూరెత్తించారు. తమ బ్యాచ్ ద్వారా ఇప్పటివరకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టామని, ఇకముందు చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సేవా కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో 1981-82 బ్యాచ్ గౌరవాధ్యక్షులు మల్గారి రమణారెడ్డి, అధ్యక్షులు రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి పెంటయ్య, సంయుక్త కార్యదర్శి జి.సత్యనారాయణ గౌడ్ మరియు భాగ్యలక్ష్మి, భారతి, ఇందిర, మందుముల ప్రభు, మాణిక్యరెడ్డి, భోజిరెడ్డి, సురేందర్ రెడ్డి, శంషోద్దీన్, విత్తల్ రెడ్డి, బుచ్చిరాములు, సుధాకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సంజయ్‌ను సాదరంగా ఆహ్వానించిన చిరు

**మొదటి పేజీ తరువాయి...**చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ తమను దగ్గరకు తీసుకుని పలకరించడం మర్చిపోలేని అనుభూతిగా మిగిలిందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ 'నేను విద్యార్థి దశలో మీ సినిమాలకు అభిమానిని అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, జన సేన కూ టమి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 15 కేసులు నమోదు




**మహేశ్వరం, జూన్ 23 (నినాదం న్యూస్):** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ భారత్ గార్డెన్ గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ అదనపు డిసిపి శ్రీనివాస్ చార్యులు, ఏసిపి వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా సుమారు 15 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ సిఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మంది 13 ద్విచక్రవాదారులు, డ్రైవర్లపై కేసులు 2 కార్లు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటప్ప, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం వల్ల మనిషికి స్వేచ్ఛ ఉండదు




**కాప్రా, జూన్ 22(నినాదం న్యూస్):** మల్కాజిగిరి మండల సీపీఎం పార్టీ సభ్యుల రాజకీయ తరగతులు జూన్ 22 నుండి 23 తేదీల్లో నిర్వహించాలని పార్టీ మండల కమిటీ భావించింది. దీనిలో భాగంగా శనివారం ఈసీఐఎల్ కమలానగర్ లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో తరగతులను నిర్వహించారు. మొదటి క్లాసు స్కైలాబ్ బాబు గారు బోధించగా, రెండవ క్లాసు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి బోధించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం కృపా సాగర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ మాట్లాడుతూ మతం మనిషి మనుగడకు విఘాతం కలిగిస్తుంది. మహిళల స్వేచ్ఛ ను భరిస్తుంది. ప్రధానంగా కులవివక్ష పెరుగుతుంది. తద్వారా బలహీన వర్గాల పేదలకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. దేశ అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా దెబ్బతింటాయి. మతం, రాజకీయం వేరు వేరు గా చూడాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మతాన్ని రెచ్చగొడుతున్నది. మతోన్మాద ఎజెండా ను అమలు చెయ్యాలి అని కుట్రచేస్తున్నది దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

# ఉప్పరపల్లి, లక్ష్మీగూడాలో భారీ షెడ్డు నిర్మాణం

**-ఎవరి అండ తో షెడ్డు నిర్మాణం,రాజేంద్రనగర్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్లా లేనట్లా..!**
**-ఎన్ని సార్లు కంప్లైంట్ ఇచ్చినా అటు వైపు చూడని టౌన్ ప్లానింగ్ మరి అక్రమ షెడ్లను కూల్చేదెన్నడో..!**
**-అసలు షెడ్లకు అనుమతులు ఉన్నాయా లేవా??**
**-టీఎన్జీవోస్ కాలనీలో రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ నిర్మాణం,**





**రాజేంద్రనగర్ జూన్ 23, ( నినాదం ) :** రాజేంద్రనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. రెసిడెన్షియల్ పర్మిషన్లు తీసుకొని కమర్షియల్ కడుతున్న పట్టించుకునే నాధుడే లేక పుట్టగొడుగుల్లా రాత్రికి రాత్రి షెడ్లు, అక్రమ బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి.. వార్తాపత్రికల్లో ఎన్ని వార్తలు వచ్చిన తమకి ఏమి పట్టనట్టుగా వేవహరిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు.. జిహెచ్ఎంసి రాజేంద్ర నగర్ జోన్ పరిధిలోని ఉప్పర్ పల్లి, లక్ష్మిగూడ లో భారీ షెడ్ నిర్మాణం జరుపుతున్నా..అధికారులు మాత్రం అంతా తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరించడం పై సర్వత్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే షెడ్ పై అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు మైలర్ దేవ్ పల్లి టీఎన్జీవోస్ కాలనీలో రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ కడుతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వారి యొక్క బాధ్యతను సక్రమంగా నిర్వహించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభలో రాజకీయ విమర్శలు



**భీమదేవరపల్లి జూన్ 23 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ మాణిక్య పూర్ లో ఆదివారం రోజు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ లు హాజరయ్యారు. సభకు ఆలస్యగా వచ్చిన జడ్పీ చైర్మన్ చివరగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వలె కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళితులకు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చింది ఇవ్వాలని అన్నారు. దీనితో వేదిక ముందు కూర్చున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ విమర్శలు చేసేందుకు రాజకీయ సభ కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీంతో జడ్పీ చైర్మన్ వేదికపైనుండి వెళ్ళిపోయారు. అంబేద్కర్ సభలో రాజకీయాలు మాట్లాడి గందరగోళం సృష్టించిన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్ డిమాండ్ చేశారు.

## న్యాజ్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 23, (నినాదం న్యూస్):** కొత్తూరు వద్ద గల జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అనంతరం మైలార్ దేవ్ పల్లి అమ్మ గార్డెన్ లో న్యాజ్ విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తన నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు,న్యాజ్ విందులో నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, జూన్ 23( నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కానజిగూడ లోని మరకత లక్ష్మీ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి న ఆలయ వ్యవస్థాపకులు ,కార్యవర్గ వివాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారా యణ శాస్త్రి . 25 -6 -20 24, మంగళవారం సంకట హర చతుర్థి రోజున దేవాలయంలో 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకం మోదకములు, తా మరమల్లెపూలలతో అష్టవిధ ద్రవ్యాలతో లక్ష్మీ గణపతి ,మూల మంత్ర హవనం ,మహాలక్ష్మి హెూమం నిర్వహించబడును హెూమాలు చేయించడం ద్వారా సకల దోషాలు నశించి ,ఆయురారోగ్య ఐశ్వర్య, ఉద్యోగ ,వ్యాపార అభివృద్ధి చేకూర్తాయని ఆయన తెలియపరిచారు. ఆలయ అభివృద్ధికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని ,భూదాన అన్నదానం లో పాల్గొనే భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని తెలియపరిచారు.

## బుద్వేల్‌లోని వీరభద్ర స్వామి దేవాలయ రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



**రాజేంద్రనగర్, జూన్ 23, ( నినాదం న్యూస్):** రాజేంద్రనగర్ బుద్వేల్ ప్రధాన రహదారిపై వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ రెండో వార్షికోత్సవాన్ని ఆదివరం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారి అభిషేకంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు వార్షికోత్సవ మహా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యనదాన కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు బండ్లగూడ కార్యమందే ప్రాంతానికి చెందిన జై భవాని భజన మండలి శివరాం బృందం ఆలపించిన భక్తి గీతాలు విశేషంగా కట్టుకున్నాయి. భజన బండని బృందంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండో వార్షికోత్సవం సందర్భంగా దేవాలయాన్ని చూడముచ్చటగా అలంకరించరు. భక్తులకు ఇబ్బంది కలగ కుండా దేవాలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.

## వితంతువుల పట్ల
# మూఢాచారాన్ని అరికడదాం
**-కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్**



**జవహర్ నగర్, జూన్ 23(నినాదం):**
వితంతువులకు సమాజంలో సమాన గౌరవిద్దామని, చేయిచేయి కలు పుదాం... వితంతు మూఢాచారాన్ని అరికడదామని కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని వికలాంగుల కాలనీలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల వికాస సంస్థ హైదరాబాద్ సిటీ డివిజన్ డైరెక్టర్ బూడిద వెంకటేశ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిహారికగౌడ్ మాట్లాడుతూ భర్తను కోల్పోయి ఆవేదనలో ఉండే మహిళలపై ఛాందసవాదులు కొందరు వివక్షచూపుతు న్నారని, ప్రపంచం ఎంతో పురోగతి సాధించిన కాలంలోను ముఖ్యంగా శు భకార్యాల్లో వింతతువులను దూరం పెడుతున్నారని, వారిని అందరు మహిళల్లాగే గౌరవం కల్పించాలని అన్నారు. సమాజంలో వితంతువుల పట్ల చూపుతున్న వివక్ష, చిన్నచూపును తొలగించేందుకు బాల వికాస సంస్థ కృషి అభినందనీయమన్నారు. భర్త చనిపోయిన మహిళలు గాజులు, పూలు, బొట్టు తీసేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వితంతువుల పిల్లల చదువుకు ఆర్థిక సాయం అందిచ డంతోపాటు, ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చేయాలని తెలిపారు.నిత్యవసర సరుకులు, స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ రెడ్డి , రమేస్ చారి , రూతు, రాణి, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వాలు ఆర్థికంగా అండగా నిలవాలి
**-కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాబ్బి**



**జవహర్ నగర్, జూన్ 23( నినాదం):**
కార్మికుల కుటుంబాలకు భరోసాకల్పిద్దామని కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాబ్బి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో కార్మిక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కార్మికులు చనిపోయిన కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాభీ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని, ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు , పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక సంక్షేమ బోర్డులో పేరును నమోదు చేసుకుంటేనే తమ కుటుంబానికి ఆర్థిక సాయం అందుతుందని, కార్డు పొందినవారు ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసుకోవాలని పేర్కొన్నారు. భర్తలు మరణించిన వారి కుటుంబాలైన దున్నపోతుల లక్ష్మి, మేకల పద్మలకు ఒక్కొక్కరికి రూ. 1.30 లక్షల చొప్పున, కాన్పు సమయంలో అందించే ఆర్థిక సాయం రమాదేవికి రూ. 30వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక సంఘం నాయకులు ఎస్ కే మీరా. వడ్డెర సంఘం నాయకుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

**మంథని జూన్ 23 (నినాదం న్యూస్)**
మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన కూకట్ల కుమార్ లింగయ్య సంబంధించిన మేక విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఆదివారం శాస్త్రులపల్లి శివారులో గొర్రెలు మేకలు మేత మెస్తుండగా శాస్త్రులపల్లి ఫిడర్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద వైర్ కు తగిలి మేక విద్యుత్ షాక్ గురై అక్కడిక్కడే మృతి చెందిదని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు విద్యుత్ అధికారులను కోరారు.

# సమాచార హక్కు సాధన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా జీడిమడ్ల బాబు

**నల్లగొండ, జూన్ 23 (నినాదం న్యూస్):** సమాచార హక్కు సాధన సమితి నల్గొండ జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశంలో స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్ నందు నిర్వహించడం జరిగింది. అందులో ఈరోజు నల్గొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షునిగా జీడిమడ్ల బాబు, ఉపాధ్యక్షులుగా ఎర్రం పాపిరెడ్డి, ఇరుగంటి ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ రమేష్ నాయక్, కార్యదర్శులుగా బోయ లింగస్వామి, బిపంగి శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శి సంతపురి నారాయణ రావు, కోశాధికారిగా నల్లబోతు రాజు,గౌరవ సలహాదారుగా చింతపల్లి లింగమయ్య లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి



రాష్ట్ర కన్వీనర్ గాదపాక మధుకుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతమే లక్ష్యంగా సమాచార హక్కు సాధన సమితి ముందుకు సాగుతుందని దానిలో భాగంగా సమాచార హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ్యత్వాన్ని సేకరించి రాబోవు రోజుల్లో సమాచార హక్కు చట్టం పట్ల ప్రజలకు అవగాహన పెంపొందించడంలో మరియు చట్టాన్ని నేరుగారుస్తున్న ప్రభుత్వాలపై ప్రశ్నించడంలో ముందుండి పనిచేస్తుందని అదేవిధంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది కాబట్టి వెంటనే చట్టాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పూర్వపు జిల్లా అధ్యక్షులు వంటేపాక అనిల్ ని సన్మానిస్తూ వారు గతంలో చేసిన ఆవిరాల కృషికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన జిల్లా కమిటీకి జిల్లాలో ఉన్న పౌర సమాచార అధికారులు, మొదటి అప్పీలు అధికారులతో సమన్వయం చేసుకొని వారధిగా పని చేయాలని సూచన చేశారు అదేవిధంగా నూతన జిల్లా అధ్యక్షులు జీడిమండ్ల బాబు మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను సమాచార హక్కు సాధన సమితి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీ, జిల్లాకమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపి తెలిపారు రాబోవు రోజుల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ గాదెపాక మధుకుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా సభ్యులుగా బొజ్జ నవీన్, బక్క భాస్కర్, పగిళ్ల శ్రీనివాస్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వంటేపాక అనిల్, జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ నజీర్, నియోజకవర్గ అధ్యక్షులు అభిలాష్ పెరిక , దిలీప్, ప్రవీణ్ హరికృష్ణ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ ఇన్చార్జిగా ప్రవీణ్ నాయక్

**డోర్నకల్ జూన్ 23(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు ప్రవీణ్ నాయక్ ను లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. నా మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు నన్ను డోర్నకల్ లంబాడి ఐక్యవేదిక ఇన్చార్జిగా నియమించినందుకు వారి యొక్క నమ్మకాన్ని ఎక్కడ వృధా కాకుండా జాతి కోసం జాతి తోడ్పాటు కోసం పనిచేస్తానని, డోర్నకల్ నియోజకవర్గంలో జాతి ఐక్యతను పెంపొందించే లక్ష్యంగా పనిచేస్తూ, లంబాడి ఐక్యవేదిక అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీకి లోబడి పని చేయనని తెలియజేస్తూ,ఇప్పుడున్న ప్రభుత్వం అయినా సరే మా



లంబాడి జాతి బిడ్డలకు 1.గ్వార్ బోలి ని రాష్ట్ర భాష గా గుర్తింపు కోసం మరియు రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో చేర్పించడానికి పాటు పడడం. 2.సేవాలాల్ మహరాజ్,శీతల,తీజ్ లాంటి గోర్ ధర్మానికి చెందిన పండగల ను రాష్ట్ర జాబితా లో చేర్పించి వాటిని సెలవు దీనాలుగా పరిగణించాలి. 3.గోర్ ధర్మ వ్యాప్తి అందులో భాగంగా ప్రతి తండా లో గ్వార్ ధామ్ ల ప్రతిష్టాపన(సేవాలాల్ మహరాజ్,హతిరం మహరాజ్,సాతి యాడి. 4.ప్రతి తండా పంచాయతీ కి రెవిన్యూ పంచాయతీ గా గుర్తించలి,వాటిలో కమ్యూనిటీ హాల్ లను స్థాపించాలి. 5.కర్ణాటక తరహా లో తండా డెవలప్మెంట్ బోర్డ్ స్థాపన కు కృషి చెయడం. 6.చెల్లప్ప కమిషన్ సూచన మేరకు మైదాన ప్రాంత ఐ టి డి ఏ ల ఏర్పాటుకు కృషి చేయడం. 7టాక్ ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ను పూర్తి స్థాయి లో పని చేసే విదంగా చొరవ తీసుకోవడం. 8.ప్రతి జిల్లా కేంద్రం లో గిరిజన భవన్ స్థాపించి గిరిజన స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి. 9.ప్రతి నియోజక వర్గం లో గిరిజన భవన్ స్థాపించాలి. 10.ప్రత్యేక యస్టి కమిషన్ స్థాపించాలి పై డిమాండ్లను నెరవేర్చేలని ప్రభుత్వాన్ని డోర్నకల్ నియోజకవర్గం లంబాడి ఐక్యవేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు.

## రైలు కిందపడి
# యువకుడు ఆత్మహత్య

**కేసముద్రం, జూన్ 23, (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపురం కు చెందిన కొంగరి సునీల్ (34) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలి పిన వివరాల ప్రకారం.. మృతుడు సునీల్ తన వ్యక్తిగత కారణాల వల్ల గాని, లేదా మరే ఇతర కారణాల వల్ల గాని జీవితంపై విరక్తి చెంది కి.మీ.నెంబర్ 420/20-22 ఇంటికన్నె కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య డౌన్ లైన్ పై 17406 కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుని వద్ద లభించిన ఆధారాల ద్వారా మృతుని రక్త సంబంధికులకు సమాచారమిచ్చి శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ మార్చురీ నందు భద్రపరిచినట్లు తెలిపారు.



## విద్యుత్
# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**తుంగతుర్తి,జూన్ 23(నినాదం న్యూస్):** మండలంలోని ఈటూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే ఈటూరు గ్రామంలోని ఎస్సీ కొత్త కాలనీలో నివాసముంటున్న యలా యాదగిరి ఇంటిలో రాత్రి 11 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి ఇల్లు ఇంటిలోని వస్తువులన్నీ దగ్ధమైనాయి.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకొని నష్టపరిహాన్ని చెల్లించాలని గ్రామస్తులు కోరారు.విషయం తెలుసుకున్న ఆర్ ఐ లక్ష్మీనారాయణ సంఘటన స్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించి దాదాపు నాలుగు లక్షల అస్తి నష్టం జరిగిందని తెలిపారు.

# ఇళ్లలోకి మురికి కంపు వాసన

**- మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసుల ఆవేదన**



**అల్వాల్, జూన్23 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ రెడ్డి బస్తీలోని మెయిన్ రోడ్ గణేష్ దేవాలయం మార్కెట్ ప్రాంతంలో మ్యాన్ హెూల్ పొంగి రోడ్డుపై ప్రవహించడంతో గణేష్ దేవాలయం మార్కెట్ వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని కాలనీవాసులు ఆ వేదన వ్యక్తం చేశారు. మ్యానువల్ పొంగడంతో మురిక నీరు రోడ్డుపై రావడంతో మురుగు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మ్యానువల్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**భీమదేవరపల్లి జూన్ 23 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ (బలిదాన్ దివాస్ ) వర్ధంతి కార్యక్రమం ముల్కనూర్ లోని మండల పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1901, జూలై 6 న జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు.ముఖర్జీ రాజ్యాంగ పరిషత్ సభ లో సభ్యుడు కూడా. స్వతంత్ర భారత తొలి మంత్రివర్గంలో మంత్రిగా దేశానికి సేవ చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. ప్రధానకార్యదర్శులు గుండెల్లి సదానందం. గోదల సంపత్. శ్రీరామోజు శ్రీనివాస్. దొంగల వేణు. శనిగరపు ఐలయ్య.అయిత సాయి. బైరి సదానందం.బొజ్జపురి పృథ్వీరాజ్. తాళ్లపెల్లి సతీష్. కాలేరు వికాస్.దాట్ల మధుకర్. నిశాంత్. రమేష్. తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం వస్తే చాలు
# జంతువులను కాల్చిన పొగతో అవస్థలే

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఆదివారం వస్తే చాలు మేకలు,కోళ్లను కాల్చిన పొగతో స్థానిక బస్తివాసులు తీవ్ర అవస్త లు పడుతున్నామని ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.గత 50సంవత్సరాలుగా స్థానిక కూరగాయల మార్కెట్ లో కూరగాయలు,పండ్లు అమ్ముకుంటు ఇక్కడే చిన్న చిన్న గుడిసెలు నిర్మించుకొని జీవిస్తున్నామని,కాగా తమ నివాసాల సమీపంలో కొంతమంది దేరాలు ఏర్పాటు చేసుకొని కొలిమిలలో మేకలు,కోళ్లను కాల్చుతుండడంతో దట్టమైన దుర్గంధమైన పొగ వ్యాపిస్తుండడంతో శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై స్థానిక మున్సిపల్,రెవెన్యూ అధికారులు చొరవ చూపి తమ ప్రాణాలను కాపాడాలని బస్తీ వాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.